


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

16 బుధవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## సర్నేనిగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ గంగాదేవి స్వామి ముదిరాజ్




**రామన్న పేట-సెప్టెంబర్ 15(సత్యనిష్ఠ):** సర్నేనిగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను అని గ్రామ సర్పంచ్ గంగాదేవి స్వామి ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండలంలో ఉందని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తమ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం డ్రైనేజీ సమస్య కొద్దిగా ఉందని అన్నారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలో 5 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశామని అన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట గుంటలు ఉంటే మట్టి పోయించడం జరిగింది అన్నారు. శానిటేషన్ పనులు కూడా చేయించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని అన్నారు.

# కోదాడలో "మెగా జాబ్ మేళా"

- నిరుద్యోగ యువతకు చక్కటి అవకాశం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈనెల 19 న కోదాడ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఉమ్మడి జిల్లాలోని పరిశ్రమల శాఖ అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, కళాశాల కరస్పాండెంట్స్, ఉమ్మడి జిల్లా అధికారులతో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య సమాజాన్ని ఎక్కువగా పీడించే సమస్యగా ఉందని , దీన్ని దృష్టిలో ఉంచుకొని సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి సింగరేణి కంపెనీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డీట్ (డి ఈ ఈ టీ- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ) సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతలో ప్రతిభకు కొదవ లేకపోయినా, సంఘటిత రంగంలోని ఉద్యోగావకాశాలను అందుకునేందుకు సరైన వేదిక లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకు ప్రభుత్వం వ్యవస్థీకృత కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు. విద్యావంతులైన యువతలో నిరుద్యోగం సమాజాన్ని వేధిస్తున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీతోపాటు వివిధ వృత్తి విద్యాకోర్సులు చదివించేందుకు తల్లిదండ్రులు తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేస్తున్నప్పటికీ, చదువు పూర్తయిన తరువాత పిల్లలకు తగిన ఉద్యోగాలు లభించక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగ ఖాళీల వివరాలు తెలుసుకోవడం, పేరొందిన సంస్థలను సంప్రదించడం, పదేపదే హైదరాబాద్‌కు ప్రయాణించడం, ఇంటర్వ్యూలకు హాజరుకావడం గ్రామీణ యువతకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు.





"గ్రామీణ యువత ప్రముఖ కంపెనీల వద్దకు సులభంగా చేరుకోలేకపోతే, ఆ కంపెనీలనే గ్రామీణ యువత ముంగిటకు తీసుకురావాలి. అదే కోదాడ మెగా జాబ్‌మేళా ప్రధాన ఉద్దేశం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, విద్యాసంస్థలు అందిస్తున్న అర్హతలు, యువతలో ఉన్న ప్రతిభ ఈ మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నమే ఈ జాబ్‌మేళా అని తెలిపారు. ఒకే ప్రాంగణంలో అనేక సంస్థల ప్రతినిధులను కలిసి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం గ్రామీణ నిరుద్యోగులకు కల్పించనున్నట్లు చెప్పారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఒక్కొక్కరికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో 200కు పైగా కంపెనీలు పాల్గొనగా, ఈసారి కోదాడ జాబ్‌మేళాకు సుమారు 300 కంపెనీలను ఆహ్వానించినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌తోపాటు వివిధ పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంస్థలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమలను ఇందులో భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు.అపోలో గ్రూప్, జీఎంఆర్, రాంకీ, మహీంద్రా అండ్ మహీంద్రాతోపాటు సిమెంట్, తయారీ, సేవలు, ఐటీ, ఫార్మా, నిర్మాణ, వ్యాపార రంగాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థలను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి పరిశ్రమ జాబ్‌మేళాలో పాల్గొనేలా పరిశ్రమల శాఖ అధికారులు వ్యక్తిగతంగా సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జాబ్‌మేళా ద్వారా 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు సాధ్యమైనంత వరకు జాబ్‌మేళా ప్రాంగణంలోనే ఆఫర్ లెటర్లు అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.అభ్యర్థులు క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు.ఆన్‌లైన్ నమోదు ద్వారా అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం వంటి వివరాలను ముందుగానే వర్గీకరించి, కంపెనీలు తెలిపిన మానవ వనరుల అవసరాలకు అనుగుణంగా అనుసంధానం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, మండల స్థాయి అధికారులు తమ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతను గుర్తించి జాబ్‌మేళా సమాచారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. జాబ్‌మేళాకు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్‌కు సంబంధించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదికకు ఇరువైపులా సుమారు 200 మీటర్ల వరకు వాహనాల రాకపోకలను నియంత్రించి, అభ్యర్థులు సులభంగా నడిచి వెళ్లేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని సూచించారు. కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతోపాటు రవాణా, వసతి, భోజన సదుపాయాల సమన్వయ బాధ్యతలను కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట ఆర్డీఓలకు అప్పగించినట్లు తెలిపారు."ప్రభుత్వ బాధ్యత అవకాశాల వేదికను నిర్మించడం, పేరొందిన కంపెనీలను గ్రామీణ యువత వద్దకు తీసుకురావడం. ఆ వేదికపై తమ ప్రతిభను నిరూపించుకొని ఉద్యోగాన్ని సాధించే అవకాశం ప్రతి యువతీయువకుడికీ కల్పిస్తాం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపేర్కొన్నారు.కోదాడ మెగా జాబ్‌మేళా కేవలం ఒక్కరోజు నిర్వహించే నియామక కార్యక్రమంగా మిగిలిపోకూడదని, గ్రామీణ ప్రతిభను విద్యాసంస్థలు, సంఘటిత పారిశ్రామిక రంగంతో అనుసంధానించే శాశ్వతమైన, ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయగల ఆదర్శ నమూనాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తరగతి గది నుంచి ఇంటర్వ్యూ గదికి, అక్కడి నుంచి ఉద్యోగ నియామక పత్రం వరకు యువత ప్రయాణాన్ని ఒకే వేదికపై సాకారం చేయడమే ఈ జాబ్‌మేళా లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా ఎస్పీ కె. నరసింహాతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**దున్నా శ్రీనివాస్ సర్పంచ్ నడిగూడెం.**



**కోదాడ - సెప్టెంబర్ 15 (సత్యనిష్ఠ)**

విజయాలను అందించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. నడిగూడెం లో వడ్డెర యువజన సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల లో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అనంతరం మాట్లాడు తూ ప్రజలందరూ సుఖ సంతోషాల తో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని గ్రామం లో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనమందరం గణనాథునికి ప్రత్యేక పూజలు చేయాలని కోరారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో నిర్వ హించుకోవాలని భక్తులకు సూచించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పూజలో పల్లపు నాగేశ్వర రావు దంపతులు, గుంజ తిరుమలేష్ దంపతులు పీటల పై కూర్చుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో వడ్డెర యువజన సంఘం సభ్యులు పల్లపు శ్రీనివాస్, దేవరంగుల వీరన్న, గుంజా వెంకన్న, పల్లపు నాగేశ్వర రావు, దేవరంగుల నాగ భూషణం, పల్లపు తిరుమలేష్, పల్లపు గురుస్వామి, పల్లపు గోపాల్, మహిళ భక్తులు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నెమలి కాల్వ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాము

### గ్రామ సర్పంచ్ బందెల సునీత యాదయ్య



నల్గొండ-సెప్టెంబర్ 15( సత్య నిష్ఠ) నెమలి కాలువ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాము అని ఆ గ్రామ సర్పంచ్ బందుల సునీత యాదయ్య అన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాము గెలిచిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లను వేయించడం జరిగిందని అన్నారు. 10 వరకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించామని అన్నారు. గ్రామంలో గుంటలు ఏర్పడిన చోట మట్టిని పోయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొండే నరసింహ యాదవ్, బసిరెడ్డి జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

# తుర్కపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

### గ్రామ సర్పంచ్ కటికనేని నళిని వెంకటేశ్వరరావు



నల్గొండ-సెప్టెంబర్ 14

తుర్కపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాము అని గ్రామ సర్పంచ్ కటికనేని నలిని వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గెలిచిన దగ్గర నుండి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చేయించామని అన్నారు.వీధి లైట్లు కూడా వేయించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం వినాయక చవితి పండుగ వచ్చిందని గ్రామ ప్రజలందరూ కూడా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. గ్రామంలోని యువత కూడా చెడు మార్గాల్లో వెళ్లకుండా మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆమె కనగల్ మండల ప్రజలకు ,తుర్కపల్లి గ్రామ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ అంతటా కాంగ్రెస్ డిజిటల్ ఉనికిని బలోపేతం చేయాలి

- సమకాలీన రాజకీయాల్లో సోషల్ మీడియా అనివార్యం
- ఏఐ రీల్స్ సరికొత్త డిజిటల్ ధోరణులను అంది పుచ్చు కోవాలి
- ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి చేరేలా సమర్థంగా ప్రచారం చేయాలి
- కోదాడలో కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్లకు దిశానిర్దేశం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి.



కోదాడ - సెప్టెంబర్ 15 (సత్యనిష్ఠ) తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ డిజిటల్ ఉనికిని మరింత విస్తరించి, బలోపేతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయ కార్యా చరణ లో సోషల్ మీడియా విడ దీయరాని భాగంగా మారిందని, మారు తున్న కాలానికి అను గుణంగా పార్టీ శ్రేణులు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చు కోవాలని సూచించారు. జిల్లా కోదాడ లో ఆదివారం రాత్రి నిర్వహించిన కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ల మార్గదర్శక, ముఖా ముఖి సమావేశం లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రసంగించారు. సోషల్ మీడియా లో ఎప్పటి కప్పుడు వస్తున్న నూతన ధోరణులు, సాంకేతిక మార్పు లను తెలుసు కోవడం తో పాటు కృత్రిమ మేధస్సు (ఏఐ), షార్ట్ వీడియో రీల్స్ వంటి ఆధునిక సమాచార సాధనాలను సమర్థంగా వినియో గించు కోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. రాజకీయ సమాచార వ్యవస్థ స్వరూపం పూర్తిగా మారి పోయిందని, రాజకీయ పార్టీలు, కార్యకర్తలు ఇకపై సంప్రదాయ ప్రచార పద్ధతుల పైనే ఆధార పడే పరిస్థితి లేదన్నారు. ప్రజల తో నిరంతరం అను సంధాన మవుతూ పార్టీ సందేశాన్ని విస్తృత వర్గా లకు చేర వేయాలంటే డిజిటల్ వేదికల పై బలమైన, సృజనాత్మక మైన ఉనికి తప్పని సరని స్పష్టం చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి వేదికలు రాజకీయ, ప్రజా సమాచార రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా సంక్షిప్త వీడియోల కు ఆదరణ వేగంగా పెరుగు తోందన్నారు. కేవలం ఫొటోలు, క్యాప్షన్ల తో కూడిన సాధారణ పోస్టుల కంటే సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా రూపొందించిన రీల్స్ ప్రజల్లో ఎక్కువ ఆసక్తిని, స్పందన ను కలిగిస్తాయని తెలిపారు. మనం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల కు సమర్థంగా చేరాలి. సోషల్ మీడియా లో నిరంతరం క్రియాశీలంగా ఉంటూ మనం చేస్తున్న పనిని ప్రజల కు తెలియ జేయాలి అని మంత్రి సోషల్ మీడియా కార్యకర్తల కు సూచించారు. సంప్రదాయ పోస్టింగ్ విధానాల కే పరిమితం కాకుండా మారుతున్న ప్రజల అభి రుచుల ను అర్థం చేసు కోవాలని కోరారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనుల ను సమాచార ప్రధానంగా, దృశ్య పరంగా ఆకట్టు కునేలా, తక్కువ సమయం లో ప్రజల దృష్టిని ఆకర్షించే రీతిలో రూపొందించాలని చెప్పారు. చాట్‌జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు సాధనాలు రాజకీయ సమాచార వ్యాప్తి తో పాటు పరిపాలనా వ్యవహారాల్లోనూ ఎంతో ఉపయోగ కరంగా మారు తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. తన అనుభవాన్ని ప్రస్తావిస్తూ, స్వరంతో చెప్పిన విషయాలను క్రమ బద్ధమైన లిఖిత సమాచారంగా మార్చడం, నోట్స్, అధికారిక సమాచార ప్రతులను రూపొందించడం వంటి పనుల్లో ఏఐని సమర్థంగా వినియో గించు కోవచ్చన్నారు. ముఖ్యమైన సమావేశాల కు సన్నద్ధ మయ్యేందుకు కూడా ఏఐ ఉపయోగ పడుతుందని తెలిపారు. సంబంధిత నేపథ్య సమాచారాన్ని అందించడం ద్వారా కీలక మైన చర్చాంశాలను సంక్షిప్తంగా పొందడం తో పాటు ఆలోచనల ను ఒక క్రమ బద్ధమైన ప్రజెంటేషన్‌గా రూపొందించు కోవచ్చన్నారు. ఏఐ ని సమర్థంగా ఉపయో గించడానికి అత్యున్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నేర్చు కోవాలనే ఆసక్తి, స్పష్టమైన సూచనలు ఇచ్చే నైపుణ్యం, మారుతున్న సాంకేతిక పరిణామాల పై నిరంతర అవగాహన ఉంటే సరి పోతుందన్నారు. సాంకేతిక ప్రపంచం వేగంగా ముందుకు సాగుతున్న తరుణం లో కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు వెనుక బడ కుండా కాలం తో పాటు ముందుకు నడవాలని పిలుపు నిచ్చారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాల తో పాటు వివిధ ప్రాంతాల నుంచి హాజరైన కార్యకర్తలు చురుగ్గా పాల్గొని తమ అభిప్రాయాలను పంచు కోవడాన్ని మంత్రి అభినందించారు. కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్లు తెలంగాణ వ్యాప్తంగా పార్టీ డిజిటల్ విస్తృతిని మరింత పెంచుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏఐ, రీల్స్, ఇతర ఆధునిక డిజిటల్ వేదిక లను సృజనాత్మ కంగా, బాధ్యతా యుతంగా వినియో గిస్తూ కాంగ్రెస్ సందేశాన్ని ప్రజల్లో కి తీసు కెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల ను విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రజల తో పార్టీ అను బంధాన్ని మరింత బలో పేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




మర్రిగూడ-సత్యనిష్ఠ

మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్ లబ్ధిదారులైన ఊడుగు అంజయ్యకు రూ.23,500, జర్పుల నానుకు రూ.17,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆర్థిక భరోసాను కల్పిస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, బాయికాడి కొండల్, ఉడుగు శ్రీను, ఉడుగు అంజయ్య, జాల వెంకటయ్య, తన్నీరు యాదయ్య, సీత యాదయ్య, దండుగల కొండల్, కొలకులపల్లి జంగయ్య, చెరుకు యాదయ్య, బండి యాదయ్య, కర్నాటి నర్సింహ, బైకడి రాజు, అంకెం నవీన్, జర్పుల శంకర్, ఆవుల రమేష్, జర్పుల శ్రీను తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి

**శ్రీనివాస్ దున్న నడిగూడెం సర్పంచ్**

**కోదాడ - సెప్టెంబర్ 15 (సత్యనిష్ట)** ప్రభుత్వం కూలీలకు ఉపాధి కల్పన ధ్యేయంగా గ్రామంలో ఉపాధి పనులు చేపడు తున్నారని కూలీలు తమ పని దినాలను సద్విని యోగం చేసు కోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో చౌదరి చెరువు నందు ఫిష్ పాండు పనుల కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన కొలత ప్రకారం పనులు చేస్తూ ఉపాధి కూలీలు పూర్తి వేతనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్న లింగయ్య, నాగావరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజయా రియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు గుండు వెంకన్న, దున్న అర్జున్, పాలకి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టు కింద సాగు చేసిన పంటలను కాపాడాలి

- **డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సేద్యం చేసిన పంటలను కాపాడాలి**

**నల్లగొండ-15 సెప్టెంబర్(మనం న్యూస్)**
తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న డిండి ప్రాజెక్టు కింద సుమారు 25వేల ఎకరాలు సేద్యం చేశారు. ఇందులో ఎక్కువ భాగం వరిపంట వేశారు. ఈ వరిపంట పొట్టదశలో ఉండటంతో ఎక్కువ నీరు కావాల్సి ఉన్నది. డిండి ప్రాజెక్టులో నీరు అడుగంటడంతో ప్రాజెక్టు నుండి సాగుచేసిన పంటలకు నీరు ఇవ్వకపోవడంతో ఎండిపోయే దశకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా సాగునీటి పారుదల, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నీటి విడుదల గురించి నివేదించాలని కోరారు. ఈ రైతులను ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన కల్వకుర్తి ఎత్తిపోతల నుండి డిండి ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కూడా డిండి ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడారని గుర్తు చేశారు. నీటిని విడుదల చేయకపోతే ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి ఉద్యమం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వేణుగోపాలపురం సర్పంచ్ సోమయ్య ఏకపక్ష నిర్ణయం

- **సర్పంచ్, కార్యదర్శి గోపిపై ఏపీవోకు వార్డు సభ్యుల ఫిర్యాదు**



**కోదాడ-సెప్టెంబర్ 15 (సత్యనిష్ట)** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, కార్యదర్శి గోపిపై ఉన్న ఆరోపణలపై ఎంపీవో కు ఆ గ్రామ వార్డు సభ్యులు ఫిర్యాదు చేశారు. వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సొమ్మయ్య, కార్యదర్శి గోపి ఏక పక్షంగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారనీ. ఇటీవల గ్రామంలో శంకుస్థాపన చేసిన అంగన్వాడి భవన నిర్మాణం తీర్మానం ను వార్డు సభ్యుల కు తెలియ పరచకుండా, సోమ్మయ్య తీర్మానం చేయగా అట్టి తీర్మానంను కార్యదర్శి ఆమోదించాటా మ్. గ్రామ పంచాయతీలోని మెజార్టీ వార్డు సభ్యులకు సమాచారం లేకుండా, సంతకాలు లేకుండా కాంట్రాక్టర్ దగ్గర కమిషను కు కక్కుర్తి పడి సర్పంచ్, కార్యదర్శి అవినీతి కి పాల్పడు తున్నారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు . వేణు గోపాలపురం పల్లె పకృతి వనంకు కేటాయించిన నీళ్ల బోరును డబ్బుల కు కక్కుర్తి పడి అక్రమంగా పక్కనే ఉన్న పొలాలకు సర్పంచ్ సోమయ్య మళ్ళించాడు. దీనికి కార్యదర్శి సహకరించాటామ్. గ్రామ సభను నిర్వహించే సమయంలో కనీసం వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ వ్యవ హరిస్తు న్నాడు. చెరువులోకి లిఫ్ట్ ద్వారా నీళ్ళు మళ్లిం చేందుకు విషయంలో అనుమా నాలే కావున దయచేసి వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, కార్యదర్శి గోపి పై చర్యలు తీసుకుని గ్రామ అభివృద్ధికి సహకరించా వ్యక్తిగత లాభాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో వేణుగోపాలపురం పాలక వర్గం సంపతి వీరబాబు ఉపసర్పంచ్, బోయిళ్ల సైదమ్మ, 1వ వార్డు సభ్యులు, సంపతి లక్ష్మీ నారాయణ 3వ వార్డు, కొల్లు మధుబాబు 4వ వార్డు, రేఖ వంశీ 5వ వార్డు, అచ్చుమ్మ 8వ వార్డు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఏఓయూలో నూతన కోర్సులు

- **మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి**
- **ప్రత్యేక కార్యక్రమాలు**
- **సెప్టెంబర్ 30 వరకు ప్రవేశాలు**
- **డాక్టర్ బి. ధర్మ నాయక్**




**నల్గొండ - సెప్టెంబర్ 15 ( సత్య నిష్ట)**
విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బిఆర్ఏఓయూ) ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను అమలు చేస్తోందని విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ తెలిపారు. మంగళవారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యయన కేంద్రశీలో కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బి. ధర్మ నాయక్ మాట్లాడారు. 2026 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ,డిప్లొమా,సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో, సొంత వేగంతో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులు**
విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న కాలానికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులను రూపొందిస్తున్నట్లు తెలిపారు. యూజీ, పీజీ కోర్సులతో పాటు డిప్లొమా, సర్టిఫికెట్, నైపుణ్యాధారిత కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించి విద్యను మరింత సులభతరం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.

**మహిళా విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ**
మహిళా విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలను ప్రోత్సహించి, వారిని భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బిఆర్ఏఓయూ--డబ్ల్యూ ఈ హబ్ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. “మీ ఆలోచనను వ్యాపారంగా మార్చండి.. మేము మీకు సహాయం చేస్తాము” అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు వ్యాపారాభివృద్ధి, ఆవిష్కరణలు, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీతో వివిధ సంస్థలతో ఒప్పందాలు.. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు
విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ ధర్మ నాయక్ తెలిపారు. ఇప్పటికే టీసీఎస్, ఐకాన్, రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్, రాశి, వి-హబ్ వంటి సంస్థలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గుర్తుచేశారు. ప్రతి విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా నుంచి యూజీ, పీజీ ప్రవేశాలు అత్యధికంగా ఉంటాయని, ఈ ఏడాది కూడా అడ్మిషన్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు.సమావేశంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు, రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అనిల్ బొజ్జ, కళాశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ భూక్యా వీరన్న, డాక్టర్ సుంకరి రాజారామ్,అధ్యయన కేంద్రాల కౌన్సిలర్లు,నరేంద్ర పద్మ శంకర్ ఉస్మాన్ పాషా నగేష్ బద్దం మహేష్, బద్దం శంకర్‌లి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో జలలేక, కళ, తప్పిన గ్రామాలు





**కోదాడ - సెప్టెంబర్ 15 (సత్యనిష్ఠ)** తెలంగాణ రాష్ట్రంతో పాటు సూర్యాపేట జిల్లాలో జల లేక-కళ తప్పిన నడిగూడెం మండల వ్యాప్తంగా అనేక జీవులకు జల కొరత ఏర్పడు తోంది. మండల పరిధిలో గతంలో ఎక్కడైనా తాగేందుకు కొరత లేని నీరు కనపడేది. రామాపురం గ్రామ ఊర చెరువు ఏలినో ప్రభావంతో ఈ సంవత్సరం వర్షాలు కురవక జలకల తప్పిన ఊర చెరువు. దీంతో కనీసం పశువులకు, ఊర చెరువును ఆవాసం చేసు కొని జీవిస్తున్న పక్షులకు, గ్రామ ప్రజల తాగునీటి అవసరాలకు కూడా నీళ్లు లేక, ముందు ముందు తీవ్రమైన ముప్పు ఏర్పడ బోతుంద అనే సందేహం నెలకొంది. కావున గ్రామ పంచాయతీ చొరవ తీసుకొని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి, మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి = 9 లిఫ్ట్ ద్వారా రామాపురం ఊర చెరువును నింపించేటందుకు స్థానిక నాయకులు ప్రయత్నించ కుంటే రాబోయే కాలంలో నీటి ఎద్దడి ఏర్పడి ఇబ్బందుల కు గురి కాక ముందే చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతూన్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ ఎదురు కాలేదని ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగునీటికి సరఫరా చేస్తున్న నీరుని ఆయా గ్రామాల రైతులు ప్రజా ప్రతినిధులు సమన్వయం తో చర్యలు తీసుకొని అధికారులతో సమన్వయం చేసుకొని నింపితే అనేక లాభాలు ఉంటాయని, స్థానిక నాయకులు, ఆదర్శ రైతుల సంఘం మాజీ అధ్యక్షులు, పిఎసిఎస్ నడిగూడెం మాజీ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభ్యుదయ రైతు మారిశెట్టి నరసింహారావు తో పాటు పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి, 17న, జయప్రదం చేయండి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**కోదాడ - సెప్టెంబర్ 14 (సత్యనిష్ఠ)** ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ మహా నగరం లోని మగ్దూం భవన్ లో రాజ్ బహదూర్ గౌర్ హాల్లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయుల తో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న బీసీలు ఇంకా వివక్షతకు గురవు తూనే ఉన్నారని, ఒక బీసీ వ్యక్తి దేశ ప్రధాని గా ఉన్న ఈ తరుణం లో బీసీ ల న్యాయమైన డిమాండ్స్ ను సాధించు కోవాలని దేశ వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఎన్నో ఆందోళనలు చేసి నప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని ముఖ్యంగా కేంద్రం లో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్ర స్థాయిలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల నిధులు కేటాయించాలని బీసీ ల పట్ల ఉన్న క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలని ముఖ్యంగా జన గణనలో కుల గణన చేపట్టాలని ఇలా అనేక డిమాండ్స్‌తో కూడిన ఆందోళన కార్యక్ర మాలు నిర్వ హిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని ఆయన విచారశీ వ్యక్తం చేశారు. గురువారం 17వ తేదీ హైదరాబాదులో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమా వేశానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నిర్మాణ బాధ్యులు , కలవేణి శంకర్ హాజరవు తున్నారని రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కార్యవర్గ సభ్యులు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శు లతో పాటు కన్వీనర్లు హాజరు కావాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ లో తీర్మానం చేస్తే ఇక్కడ బిజెపి పార్టీ మద్దతు ఇచ్చిందని తీరా కేంద్రంలో ఆ బిల్లు అమలు కాకుండా అడ్డు కున్న బిజెపి నిజ స్వరూపాన్ని బీసీ సోదరి, సోదరులు గమ నించాలని సరైన సమయం లో సరైన రీతి లో బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. సమావేశం లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణ చారి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉత్పతల శ్రీనివాస్ భారతమ్మ వెంకటమ్మ ఉన్నారు.

## ముత్యాలమ్మ ఆలయాన్ని భక్తులకు అందుబాటులో ఉంచాలి: జై హిందూ సేవా సమితి



**ముంబై, సెప్టెంబర్ 14:** కందివలి (పశ్చిమ) గాంధీనగర్‌లోని లాల్‌జీ పాడ ముత్యాలమ్మ ఆలయాన్ని భక్తులకు అందుబాటులో ఉంచాలని జై హిందూ సేవా సమితి విజ్ఞప్తి చేసింది.ఆలయానికి తాళం వేయడం సరైన పద్ధతి కాదని, గణపతి ఉత్సవాల సందర్భంగా భక్తులం దరికీ ఆలయంలో పూజలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరింది. ఈ అంశంపై ముత్యాలమ్మ ఆలయ సభ్యుల ందరూ ఈరోజు సాయంత్రం లేదా రేపు (15-09-2026) సమావేశమై చర్చించి సామరస్యపూర్వక నిర్ణయం తీసుకోవాల ని సమితి సభ్యుడు ముప్పిడి మారయ్య కోరారు.గల్లీలో శాంతి, సామరస్యం నెలకొనేలా ప్రతి ఒక్కరూ సహకరించాల ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆలయ తాళం తీసి భక్తులకు అందుబా టులో ఉంచాలని కోరుతూ ప్రకటన విడుదల చేశారు. సంప్రదింపులకు: 9492186783.

# దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చాలి

- బషీర్ బాగ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం
- ఓబీసీలను మోసం చేస్తున్న బిజెపి
- ప్రభుత్వం ప్రతి కులానికి ఒక ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించాలి
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ - సెప్టెంబర్ 15 ( సత్య నిష్ట):**దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చాలని ఈ రోజు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్య ంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బషీర్ బాగ్ చౌరస్తాలో దగ్ధం చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా జరిగే జనగణలో ఓబీసీలను లెక్కిస్తామని చెప్పి మాట మార్చడం ఎంతవరకు సబబు అన్నారు. జంతువులను లెక్కిస్తున్న ప్రభు త్వం బీసీలను లెక్కిస్తానికి మాత్రం వెనుకడుగు వేయడం సరియైనది కాద న్నారు. ఎవరి జనాభా ఎంతో తేలితేనే వారికి వారి జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా దక్కుతుందని అందుకనే కచ్చితంగా ఓబీసీ జనాభా లెక్కల వివరా లు ఉండాల్సిందే అన్నారు. ఈ కార్యక్ర మంలో తాటికొండ విక్రం కనకాల శ్యామ్ నరేష్ ప్రజాపతి పానుగంటి విజయ్ గూడూరు భాస్కర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో పోషణ మాస కార్యక్రమ



**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్:** రాజవరం అంగన్వాడీలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది పోషణ మాంసం కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ యాదమ్మ మాట్లాడుతూ బాలింతలు మరియు గర్భిణీ స్త్రీలు పిల్లలు ఆరోగ్య పరిస్థితులు పెరుగుదల పరిశుభ్రత పౌష్టి కాహారం ఎక్కువగా ఆకుకూరలు పప్పు దినుసులలో ఉన్న పోషక విలువల గురిం చి విటమిన్స్ వచ్చే ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ యాదమ్మ అంగన్వాడి టీచర్ వెంకటమ్మ ఆయా జాంగిర్బి గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# డిండి ప్రాజెక్టు కింద సాగు చేసిన పంటలను కాపాడాలి

**నల్గొండ - సెప్టెంబర్ 15 ( సత్య నిష్ట)**
డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సేద్యం చేసిన పంటలను కాపాడాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న డిండి ప్రాజెక్టు కింద సుమారు 25వేల ఎకరాలు సేద్యం చేశారు. ఇందులో ఎక్కువ భాగం వరిపంట వేశారు. ఈ వరిపంట పొట్టదశలో ఉండటంతో ఎక్కువ నీరు కావాల్సి ఉన్నది. డిండి ప్రాజెక్టులో నీరు అడుగంటడంతో ప్రాజెక్టు నుండి సాగుచేసిన పంటలకు నీరు ఇవ్వకపోవడంతో ఎండిపోయే దశకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా సాగునీటి పారుదల, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నీటి విడుదల గురించి నివేదించాలని కోరారు. ఈ రైతులను ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన కల్వకుర్తి ఎత్తిపోతల నుండి డిండి ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కూడా డిండి ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడారని గుర్తు చేశారు. నీటిని విడుదల చేయకపోతే ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి ఉద్యమం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించే మతోన్మాదులకు బుద్ధి చెప్పండి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**



**ఆలేరు - సెప్టెంబర్ 15 ( సత్య నిష్ట):** నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం కుల, మతాలకు అతీతంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందని కానీ కొంత మంది మతోన్మాదులు చరిత్రను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నా రని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం విమర్శిం చారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ-ముస్లిం పోరాటంగా చిత్రీకరి స్తూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళ వారం నాడు సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా గుండ్ల గూడెం, పటేల్ గూడెం, శ్రీనివాస పురం గ్రామంలో నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో పాల్గొన్న ఎసి రెడ్డి నరసింహ రెడ్డి, బొమ్మ కంటి లక్ష్మి నర్సయ్య, గ్యార బాలయ్య, ఏంటిక రాములు , గ్యార సిద్దయ్య తదితరుల స్థూ పాలకు. పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ తెలంగా ణ సాయుధ రైతాంగ పోరాటంలో గానీ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో గానీ పాల్గొనని వారు నేడు దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరం గా ఉందన్నారు. బ్రిటిష్ పాలకులకు లొంగిపోయి వారి అనుకూలంగా వ్యవహరించిన శక్తులు నేడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ-ముస్లిం పోరాటంగా వక్రీకరించడం ద్వారా ప్రజల మధ్య మత విభజనలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని విమర్శించారు. నిజాం ముస్లిం పాలకుడైనప్పటికీ తెలంగాణ లోని అనేక మంది భూస్వాములు, జమీందార్లు, జాగీర్దార్లు హిందువులే ఉన్నారని, దోపిడీకి మతం లేదని అన్నారు. పేద రైతులు, కూలీలు, మహిళలు, అణగారిన వర్గాలు కుల, మత భేదాలను అధిగమించి సాగించిన ఈ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని గుర్తు చేశారు. అమర వీరుల త్యాగాలను ఓట్ల కోసం వక్రీకరిం చడం, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ వారి ఆశయాల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని మల్లేశం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు.వీ.ూ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌల్, మిట్ట శంకరయ్య, నల్ల మాస తుల శయ్య, పిక్క గణేష్ మోరీ గాడి రమేశ్, సంగీ రాజు, బొమ్మకంటి లక్ష్మి నారాయణ,గణ గాని మల్లేష్, చౌడ బోయిన యాదగిరి, వద్దే మాను బాలరాజు, పారుపల్లి సత్తయ్య, గ్యార భాస్కర్ మడిపల్లి ఆంజనేయులు, చెక్కిళ్ళ ఉపేంద్ర, మిట్ట పార్వతమ్మ, దూసరి మల్లమ్మ, ఈదు నూరి కిష్టయ్య, సోమక్క, గ్యార అండాలు ,మిట్ట బిక్షపతి, చెక్కిళ్ళ గౌరమ్మ, ఎల్లమ్మ, అంజమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తి కొనసాగిద్దాం:సీపీఎం

**నల్గొండ - సెప్టెంబర్ 15 ( సత్య నిష్ట)**



నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి తో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పిలుపునిచ్చారు మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా 16వ డివిజన్ బాదే గూడెంలో నాటి పోరాట యోధురాలు కాసర్ల కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు పెద్ద ఎత్తున దొరలు, జాగిర్దారులు, జమీందారులు, రజాకారులకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఆ పోరాటాలతో పేదలకు భూములు దక్కాయని సమాజంలో గౌరవంగా బ్రతకడానికి ఉపయోగపడిందని అన్నారు. నేటి పాలకులు భూమిని కార్పొరేట్లకు తిరిగి అప్పచెప్పుతూ వ్యవసాయాన్ని కార్పొరేటికరణ చేయడానికి కుట్ర జరుగుతుందని అన్నారు. రైతు రక్షణ కనీస గిట్టుబాటు ధర చట్టం చేయాలని స్వేచ్ఛ మార్కెట్ పేరుతో విదేశా సరుకులను భారతదేశంలోకి దిగుమతి చేసి రైతులను దివాలా తీయించడానికి చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు విద్యుత్ ప్రవేటీకరణ విత్తన చట్టం స్వేచ్ఛ మార్కెట్ గిట్టుబాటు ధర లాంటి సమస్యలను చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు అఖిల భారత కిసాన్ సభ జాతీయ 36వ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, కన్నెకంటి సత్యనారాయణ, రాపోలు చంద్రయ్య, కాసర్ల గౌతంరెడ్డి, గంజి రాజేష్ గౌరిదేవి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు